

డిగ్రీ ఫలితాల్లో 'శ్రీషిర్డీ సాయి' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-రాయచోటి

2023 డిసెంబరులో జరిగిన డిగ్రీ 6వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీషిర్డీ సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అఖండ విజయాన్ని కనబరిచారు అని కళాశాల కరస్పాండెంట్ టీ.వెంకట చలమా రెడ్డి తెలిపారు. బుధవారం యోగి వేమన యూనివర్సిటీ విడుదల చేసిన 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ స్థాయి ర్యాంక్‌లు సాధించిన వారు ఎంపిపిఎస్ విభాగంలో కె.అఖిల 9.82, బిజెడ్‌సిలో ఏమన్ ఖాన్ 9.72, ఎస్.టర్మిన్ 9.65, ఎస్.అయేషా 9.51, జి.బిందు 9.19, బి.నందిని 9.17, ఎస్.రుహీన 9.17, ఎస్.దీప 9.07 బిఎస్‌సి బయోటెక్నాలజీ ఎస్.నహీన్ 9.42, ఉజ్మ తన్వీర్ 9.36, ఎంపిసి ఎస్.షేమింమ్ 9.20, బి.కాంఎస్‌లో బి.ముక్తాంజలి 8.97, వై.అనిత 8.72, పూజిత 8.09 పాయింట్స్ విద్యార్థులు సాధించారుని పేర్కొన్నారు. ఇంతటి యూనివర్సిటీ స్థాయి గొప్ప ఫలితాలను సాధించినవిద్యార్థునీలును కరస్పాండెంట్ వెంకట చలమారెడ్డి, డైరెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, అధ్యాపక బృందంకు అభినందనలు తెలిపారు.

'రాముడు' రాణించేనా?

- చల్లారని అసంతృప్తి సెగలు
- బాబు సమక్షంలో ప్రసాద్‌బాబు సమ్మతి సరే
- మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రమేష్‌రెడ్డి, ద్వారకనాధ్‌రెడ్డి కలిసొచ్చేనా?
- ఆసక్తికరంగా రాయచోటి రాజకీయం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాయచోటిలో టిడిపి రాణించడంపై ఆసక్తికరచర్చ నడుస్తోంది. టిడిపి అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రమేష్‌రెడ్డి, ద్వారకనాధరెడ్డి, యువ నాయకులు ఎస్.ప్రసాద్‌బాబు వంటి హేమాహేమీలతో పోటీపడి టికెట్‌ను దక్కించుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. వీరిద్దరినీ ఏకతాటిపైకి తేవడం గెలుపు సాధించినంత పని అవుతోంది. ఏకతాటిపై తీసుకుని వస్తే గెలుపు సులభం. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఎస్.బాలసుబ్రమణ్యం బరిలో నిలవనుండడం కొంత ఉపశమనం కలిగి స్తోంది. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు దగ్గరికి ప్రసాద్‌బాబును పిలిపించి సయో ద్య కుదుర్చుకోవడం ఓ ముందడుగే. కానీ మాజీఎమ్మెల్యేలు ఆర్.రమేష్‌రెడ్డి, ద్వారకనాధరెడ్డిల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. వీరిద్దరి అసంతృప్తిని చల్లార్చడం సులభం కాదనే వాదన వినిపిస్తోంది. వీరిద్దరూ ఇప్పటికే అధికారం రుచి చూసిన వారు కావ డంతో అంగీకారం తెలిపే అవకాశాలు తక్కువ. ఒక వేళ అంగీకారం తెలిపినప్పటికీ పూర్తి స్థాయిలో సహకరించే అవకాశాలు తక్కువే. ఇదిలాఉండగా మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌రెడ్డి ఆత్మీయ సమావేశాల్లో తాను ఎన్నికల బరిలో దిగుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. టికెట్ దక్కని పక్షంలో ఇతర పార్టీలు టికెట్ ఇస్తే బరిలో నిలిచే అవకాశాలూ లేకపోలేదు. ఒకవేళ ఇదే జరిగితే రాయచోటి, చినమండెం, సంబేపల్లి, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, రామాపురం మండలాల్లో టిడిపి ఆటుపోట్లను ఎదుర్కోవలిసి వస్తోంది. లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి టికెట్ విషయంలో చివరి నిమిషం వరకు వేచి చూసే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. వారం వారం సర్వేపై ఆధారపడి అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్నికల బరిలో నిలవడానికి కావలిసిన ఆర్థిక, సామాజిక, అంగబలాలను కలిగి ఉన్న నేపథ్యంలో తనకు టికెట్ వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నట్లు తెలుస్తోంది. టికెట్ దక్కని నేపథ్యంలో



నెలకొన్న ఆసంతృప్తిని క్యాష్ చేసుకునే పనిలో ఇతర పార్టీలు ఉన్నట్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. టిడిపి, బిజెపితో పొత్తు కోసం ప్రయత్నిస్తున్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే రాయచోటిలోని 2.50 లక్షల ఓటర్లలో 44 శాతం ముస్లిమ్ ఓటర్లు కలిగిన నియోజకవర్గం. ఇంతటి లోటును అధిగమించి రాణించడం తీవ్రమైన సవాలుతో కూడుకున్న వ్యవహారం. సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పట్ల నెలకొన్న వ్యతిరేక తను, అధికార పార్టీ పట్ల నెలకొన్న నెగిటివ్ ఓటును ఆధారం చేసుకుని గెలుపు సాధిస్తామనే ఆశలను కేంద్రంలో బిజెపి సర్కారు నిర్వీర్యం చేస్తోంది. దీనికితోడు ఎన్నికల షెడ్యూలు నాటికి సిఎఎ గైడ్‌లెన్స్ విడుదల చేస్తామని కేంద్రంలోని బిజెపి సర్కారు ప్రకటిస్తున్న నేపథ్యంలో ముస్లిమ్ ఓటర్లు చేజారిపోయే అవకాశాలు ఉన్నాయి. ముస్లిం ఓటర్ల లోటును అధిగమించడానికి పొత్తు ధర్మలోని పార్టీల ప్రాబల్యమూ తక్కువ కావడం గమనార్హం. ఇక్కడ ఎటు చూ సినా బిజెపి, జనసేన పార్టీల ఓటర్లు చేతివేళ్ల మీద లెక్కించే పరిస్థితి నెలకొంది. ఒక పక్క చల్లారని అసంతృప్తులు, మరో పక్క ముస్లిముల ఓటర్లను కోల్పోయే అవకాశాల మధ్య తీవ్రమైన ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తోందని చెప్పవచ్చు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి కౌలు రైతులకు పిఎం కిసాన్ 'వైఎస్ఆర్ రైతు భరోసా 5వ ఏడాది 3వ విడత ఆర్థిక సాయంతో పాటు, రబీ 2021-22, ఖరీఫ్ 2022కు సంబంధించి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి రైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ విసి హాలు నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లులు హాజరయ్యారు. విసి అనంతరం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అతిధులతో కలిసి జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ ద్వారా వరుసగా 5వ ఏడాది 3వ విడతగా జిల్లాలో 2,05,806 మంది రైతులకు గాను రూ.41.26 కోట్ల రూపాయలతో పాటు 28,550 మంది రైతులకు రూ.7.639 కోట్ల మేర వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో రైతులకు అందజేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి ప్రభుత్వం 5వ ఏడాది 3వ విడత వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ సాయాన్ని అందించడం ద్వారా వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్న ప్రభుత్వం 2023-24 సీజన్‌కు సంబంధించి 3వ విడత పెట్టుబడి సాయాన్ని ఒకేసారి రైతులకు అందజేయడం అభినందనీయమన్నారు. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, దేవదాయ భూములను సాగు చేస్తున్న



రైతులకు చెక్కు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రైతులతో పాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతుల కుటుంబాలతో పాటు దేవదాయ, అటవీ భూమి సాగుదారులకు కూడా మూడు విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించడం ఆనందదాయక విషయం అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం.. రైతు భరోసా సాయాన్ని ప్రస్తుతం నిరాటంకంగా 5వ ఏడాది కూడా రైతు భరోసా సాయం అందివ్వడం సంతోషించదగ్గ విషయం పేర్కొన్నారు. అర్హత ఉండీ వైఎస్ఆర్ రైతు భరోసా పథకం లబ్ది ఇంకను పొందని వారుంటే.. సంబందిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను, మండల వ్యవసాయ అధికారిని గానీ సంప్రదించాలన్నారు. ఆర్బికెల్లో నిరంతరం రైతులకు సలహాలు సూచనలు అందేలా కాల్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, అనుబంధ శాఖల అధికారులు, లబ్దిదారులయిన రైతులు, పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు : 'గడికోట'



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-సంబేపల్లె (రాయచోటి టౌన్)

అభివృద్ధికి సోపానాలుగా గ్రామ సచివాలయలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామ సచివాలయ నూతన భవన ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ గదులను అయన పరిశీలించారు. భవన నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందని పేర్కొన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందుతున్నా యన్నారు. సచివాలయాల్లో జవాబుదారితనం, పారదర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల సమస్యలపై సచివాలయ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. మారుమూల గ్రామాలలోని సచివాలయాలకు సైతం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ, అభివ ృద్ధి పథకాలును చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు చిదంబర్‌రెడ్డి, గొర్ల రమేశ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్‌లు రాధిక అమరనాథ్‌రెడ్డి, మోహన్, ఎంపిటిసి వరలక్ష్మి, రమణారెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్‌లో టిడిపి జెండా ఎగురవేస్తాం

- జయహో బిసి సభలో సుగవాసి, నల్లారి



మాట్లాడుతున్న బాలసుబ్రమణ్యం, కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

రాజంపేట పార్లమెంట్‌లో పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని రాజు ఒలంపియాడ్ స్కూల్ ప్రక్కన జరిగిన పార్లమెంట్ నియోజకవర్గం జయహో బిసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలంతా కలిసి పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలకు అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి బిసిలంతా ఐక్యమత్యంగా పనిచేయాలన్నారు. రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి ఎస్ఎన్ కాలనీలోని టిడిపి కార్యాలయం వద్ద నుండి వేలాది మంది బిసి నాయకులుతో కలిసి సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బిసిలు పట్టుకొమ్మలని అలాంటి వారని తెలిపారు. బిసిపైన ప్రభుత్వం హత్యాప్రయత్నాలు చేసి అరాచకాలు సృష్టించడమే కాకుండా జిల్లాలో బిసి నాయకుల పైన తప్పుడు కేసులు బనాయించి ఎంతో ఇబ్బందులు పెట్టారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ బిసిలకు అండగా నిలిచే పార్టీ అని అలాంటి పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయుడుఃని తిరిగి ముఖ్యమంత్రి చేసుకుంటే బిసిలకు న్యాయం జరగడమే కాకుండా రాజకీయంగా ఎదుగుదలకు చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. బిసిలందరూ ఒక్క తాటిపై కొచ్చి తనతోపాటు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రహ్మణ్యం, రాయచోటి నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. వివిద బిసి కులాలు వారు వారి కులవృత్తులకు చెందిన యాదవులు గొర్లను, కుమ్మరులు కుండలను, వడ్డెరలు సుత్తిని, మత్స్యకారులు చాపలను వారి చేతికి అందజేశారు. కార్యక్రమంలో తంబళ్ళపల్లి టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డి, రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చంగల్ రాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు దాసరిరాజు వాణి, మహిళ అధ్యక్షుఃలు వంగి మళ్ళ నాగ సబ్బమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దొమ్మలపాటి రమేష్

కుప్పంలో హింసా రాజకీయాలు తగవు

ప్రజాశక్తి-మదనపల్లి

ప్రశాంతమైన కుప్పంలో ముఖ్యమంత్రి జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహించడం తగదని నియోజకవర్గ టిడిపి నాయకులు దొమ్మలపాటి రమేష్ అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఎండిపోతున్న పైర్లకు నీరివ్వలేని జగన్ కుప్పంకు ఏదో చేస్తాననడం విడ్డురంగా ఉందన్నారు. కుప్పంకు 672 కి.మీ. నుండి కృష్ణా జలాలు తానే తెచ్చినట్టు కలరింగ్ ఇచ్చి జగన్ అబద్దాల పరాకాష్ట అయ్యారని తెలిపారు. ఆవులపల్లె రిజర్వాయర్ పేరుతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంట్రాక్టర్ సంస్థకు రూ.600 కోట్లు దోచిపెట్టారని తెలిపారు. గండికోట రిజర్వాయర్ ముంపు రైతుల పరిహారంలో భారీగా జరిగిన అవినీతిని ప్రశ్నించిన మాజీ సైనికుడుని జగన్ ముఠా హత్య చేసిందని చెప్పారు. కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యాశశ్వి రాజ్ గారు, మదనపల్లె మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, యార్రబల్లి వెంకటరమణ రెడ్డి, మునిరాజ, ప్రకాష్, ప్రభాకర్, పి.శ్రీనివాసులు, బావాజాన్, వేణుగోపాల్ రెడ్డి, అక్కులప్ప, దేవ, క ృష?మూర్తి నాయుడు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు 20 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లి : బెంగళూరుకు చెందిన జాయినింగ్ ది డాట్స్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ ధనుంజయ (అమెరికా రిటర్నడ్)ఇస్తున్న ఉచిత శిక్షణకు మదనపల్లికి చెందిన శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు 20 మంది ఎంపికయ్యారు. వీరికి 12 నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకు ఎంపికైన వారికి ధనుంజయ బృందం మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం సిల్వర్ మెడల్స్‌ను ప్రదానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ పూర్తయ్యాక సాఫ్ట్వేర్ సంస్థలతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు పెంచుతారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు హేమ శేఖర్ అభినందించారు.



శిక్షణకు ఎంపికైన విద్యార్థులు

టిటిడి కల్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : పేదలు, మధ్యతరగతి ప్రజల వివాహ, ఇతర శుభ కార్య క్రమాల సౌలభ్యం నిమిత్తమే రాయచోటిలో టిటిడి కల్యాణ మండ పంను అందుబాటులోకి తీసుకు వచ్చామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చిత్తూరు రహదారి మార్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన రూ 3.85 కోట్ల నిధులతో నిర్మించిన టిటిడి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షన్ హాల్, డైనింగ్ హాల్, 8 వసతి గదులను అధునాతన వసతులతో ఎసి సౌకర్యంతో నిర్మించా మన్నారు. తక్కువ వ్యయంతో శుభ కార్యక్రమాలు నిర్వహించుకునే సౌకర్యం ఉందన్నారు. టిటిడి కల్యాణ మండపంనకు నిధులు మంజూరు చేసి, సహకరించిన సిఎం, ఎంపీ, టిటిడి చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి ఇఇ సుమతి, డిప్యూటీ ఇఇ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ ఫయా జ్‌బాష, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాష, జానం రవీంద్ర యాదవ్, షబ్బీర్, రౌనక్, ఫయాజ్ అహమ్మద్, ముదిరాజ్ యువసేవ జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర పాల్గొన్నారు.

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జనవిజ్ఞాన వేదిక 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢవిస్వాసాలను నియంత్రించడంతో పాటుగా నిరక్షరాస్యత నిర్మూలన, మద్యపాన నిషేధం, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి లక్షణాలతో జనవిజ్ఞాన వేదిక ఏర్పడిందన్నారు. పూర్వ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో సైన్సు ఫలితాలు ప్రజలకు చేకూరాలని సైన్సు ప్రజల జీవితాలలో విజ్ఞాన దీపిక కావాలని కోరుకునేవారందరూ ఒక గొప్ప ఆశయానికి శ్రీకారం చుట్టారని ఈ సమిష్టి కృషి ఫలితంగా 1988 ఫిబ్రవరి 28న విజయవాడలో జనవిజ్ఞన వేదిక ఆవిర్భవించిందన్నారు. ప్రతి ఏటా విద్యార్థులకు చెకుముఖి పోటీలు నిర్వహించడం, మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యపరచడం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం, నర్సులు గోవిందమ్మ, సర్‌తాజ్, సరస్వతి, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టైలర్లు

ఘనంగా ప్రపంచ టైలర్ల దినోత్సవం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పట్టణంలో బుధవారం స్థానిక గాంధీబస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి టైలర్ల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ఇప్పుడు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయంతో ఆదుకుంటున్నారన్నారు. అలాగే టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురావాలని కోరారు. టైలర్లు అందరూ కలిసికట్టుగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టైలర్లు ఈశ్వర, రామక్రిష్ణ, ఎస్‌కే బాషా, బావజాన్, సుబ్రమణ్యం, రహంతుల్లా పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రానున్న వేసవి దృష్ట్యా పట్టణంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ సప్లై సిబ్బందికి కమిషనర్ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఏమైల్యే రానున్న వేసవి దృష్ట్యా నీటి సరఫరా పై ముందస్తు ప్రణాళిక కు అదేశాలు జారి చేసారని కావున వెలిగల్లు నుండి వచ్చే రక్షిత మంచి నీరు నీటిశుద్ధి కేంద్రంలో క్లోరినేషన్ సరైన పద్దతిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కోట్ల రూపాయలు వెచ్చించి పట్టణానికి సరఫరా చేస్తున్న నీటిని వృథా కాకుండా ప్రజలు వాడుకోవాలని, రోడ్లపై, కాలువల్లో మంచి నీటిని అనవసరముగా పారాబోయరాదని, నీటిని వృథా చేస్తే కుళాయి కనెక్షన్ తొలగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో డీ ఈ సుధాకర్ నాయక్, ఎఇ కృష్ణారెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఫిట్టర్ రామకృష్ణ, వాటర్ సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కమిషనర్ ఆరా

ప్రజల ద్వారా పట్టణ పరిధిలోని పుర వీధుల్లో పలు సమస్యలు కమిషనర్ దృష్టికి రాగా ఆయన తమ సిబ్బందితో బుధవారం బోస్ నగర్ పరిధిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి, సమస్యల పై ఆరా తీశారు. శానిటేషన్, నీటి సరఫరాలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు, దుకాణదారులు చెత్తను రోడ్లపై మురుగు కాలువల్లో పారావేయకుండా మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని ప్రజలను కోరారు.మురుగు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా, మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపరాలు నిర్వహిస్తున్న వారికి వెంటనే నోటీసులు జారీ చేసి, కోర్టు నందు దావా వేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

పదో తరగతి పరీక్షలు రాసి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని జిల్లా విద్యా శాఖ అధికారి శివ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయి స్కూల్‌లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ, ప్రయివేట్ స్కూల్స్ విద్యార్థుల కోసం మార్చి 3వ తేదీ సాయి బాబా గుడిలో వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడిని అధిగమించడం, పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించడం ఎలా అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుబ్రహ్మణ్యం హాజరవుతారని వివరించారు. విద్యార్థులందరూ పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖదారి బాలాజీ నాయక్, శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బాలసదన్ చిన్నారులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట పట్టణంలోని బాలసదన్‌లోని చిన్నారులకు బుధవారం మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో నిర్భాగ్యులైన వారికి చేయూతనందించడంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ముంటుందని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మృతి చెందిన పేద కుటుంబాలకు ఫ్రీజర్లు ఉచితంగా అందజేయడమే కాకుండా వైకుంఠ రథం ద్వారా అంత్యేష్టి సంస్కారాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్లు వేణుగోపాల్ నాయుడు, ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల నందకిషోర్, ఐసిడిఎస్ అధికారులు సంధ్యారాణి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మూడో రోజు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ఎల్‌డిఎం వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పొదుపు అవగాహన కలిగి ఉండాలని, అనవసరమైన ఖర్చులకు దూరంగా ఉండాలని తెలియచేశారు. ఫిబ్రవరి 27వ తేదీన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడక కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించిన టీ షర్టులు, టోపీలను, ఫలహారాలు ఇచ్చామని పేర్కొన్నారు.



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు



పురస్కారాలు పొందిన వాలంటీర్లతో చాంద్‌బాషా, సిబ్బంది

సంక్షేమ పథకాల రథసారధులు వాలంటీర్లు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సంక్షేమ పథకాల రథసారధులు వాలంటీర్లని ఒకటో సచివాలయం కన్వీనర్ జి.చాంద్ బాషా కితాబునిచ్చారు. పట్టణంలోని ఒకటో సచివాలయంలో బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. అత్యుత్తమ సేవలందించిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను నగర పంచాయతీ ఆర్.ఓ.శ్రీనివాసులు, అకౌంట్ ఆఫీసర్ రమా దేవి చేతుల మీదుగా అందించి సన్మానించారు. సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్ల పాత్ర అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో ఒకటో సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ బాషా, అంజుమన్ వైసిపి మాజీ పట్టణ అధ్యక్షుడు జాఫర్‌బాషా, వైసిపి సాయికుమార్, టి.ఇనాయత్, మహమ్మద్‌సాదిక్, వెల్ఫేర్ మౌలా, జెఎల్‌ఎమ్ సత్య, ఉమెన్‌పోలీస్ సుమతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాదెండ్లను కలిసిన 'యల్లటూరు'

ప్రజాశక్తి-నందలూరు

తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి బహిరంగ సభ సందర్భంగా తాడేపల్లిగూడెంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించినట్లు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. జనసేన, తెలుగుదేశం ఉమ్మడి పార్టీ కలయికతో వైసిపి గాలికి కొట్టుకుపోయి ఫ్యాన్ రెక్కలు విరిగిపోవడం ఖాయమని అన్నారు. ధర్మవరం జనసేన పార్టీ నాయకులు చిలకల మధుసూదన రెడ్డితో కూడా కలవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండల పరిధిలోని ప్రభుత్వ అనుమతులు లేని లేవుట్లపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి అనధికార లేవుట్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మంగలి సాంబశివ ఎంపిడిఒకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పంచాయతీలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొందరు రియల్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్రజలను మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. అక్రమ లేఅవుట్లపై మండల రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ జరిపించి అనధికార లేవుట్లలో ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కోశాధికారి సలీంబాషా పాల్గొన్నారు.

దర్జీలకు రాయితీ రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

టైలర్స్ డే పురస్కరించుకొని శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైలర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం జ్యోతి చౌక్ బస్టాండ్ నుంచి దిగువ బస్టాండ్, బైపాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ సంఘం అధ్యక్షుడు తాజ్‌బాషా మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తుల కారణంగా దర్జీలు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా దర్జీలకు ఫెడరేషన్, ఇంటి స్థలాలతోపాటు పక్కా గృహాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. టైలర్లకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఇంటి వద్ద టైలరింగ్ చేస్తున్న మహిళలకు కూడా వర్తింపచేయాలని [illegible] డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ మహిళా టైలర్లు కొరకు ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బి.కొత్తకోట మండలం టైలర్స్ వైస్ ప్రెసిడెంట్ గోవింద్ (మాస్టర్ టైలర్), ఉపాధ్యక్షుడు వెంకటరమణ చిన్న (విన్న) టైలర్, కార్యవర్గ సభ్యులు, వెంకట్ రమణ, పుష్పరాజు, సాదిక్, మోహన్‌రెడ్డి, ఇర్ఫాన్, ప్రకాష్ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

ములకలచెరువు : మండలంలోని సోంపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లికి చెందిన దేరంగుల మోహన కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తంబళ్లపల్లి తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి దాసిరెడ్డి జయ చంద్రారెడ్డి రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. బాధిత కుటుంబం జయచంద్రారెడ్డి దాతృత్వంపై కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తాం :ఎస్ఐ

గాలివీడు : పట్టణంలో గేటు నుంచి బస్టాండ్ వరకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా నడపడం, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఆర్‌టిసి బస్టాండ్‌లోవాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

గంగమ్మ జాతర ఏర్పాట్లకు సహకరించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు జరిగబోవు గంగమ్మ జాతర ఏర్పాట్లకు అన్ని శాఖల అధికారులు అందు బాటులో ఉండి ఏర్పాట్లు పూర్తి చేయాలని రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, డిఎస్‌పి మహబూబ్ బాషాలు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం స్థానిక గంగమ్మ ఆలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు జాతర ముగిసేంతవరకు విద్యుత్‌లో ఎలాంటి అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్లకు ఇరువైపుల విద్యుత్ తీగలు జాతరలో విద్యుత్ స్తంభాలు అన్ని సక్రమంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. జాతరలో అక్రమ మద్యం, నాటు సారా విక్రయాలు జరగకుండా చూడాలని ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డిపి రెడ్డన్న, సిఐ జీవన్ గంగనాథబాబు, ఎంపిడిఒ సమరసింహారెడ్డి, కమిటీ సభ్యులు రెడ్డయ్య, సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, ఆలయ ఇఒ రవీంద్రరాజు, పంచాయతీ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌నే సిఎం చేసుకోవాలి

ప్రజాశక్తి-కలికిరి



సమావేశంలో మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి

వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎపి ఎంఐడిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో నాయకులు కార్యకర్తల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హుడైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలను అందించి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న వైసిపి అధికారంలోకి తెచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి ప్రజలను వైసిపి ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా, రాజంపేట టౌన్, ఉస్మాన్ నగర్, డోర్ నెంబర్ 4-67/Z-11 కాపురస్తులైన షేక్ చాన్‌బాషా గారి భార్య నైన షేక్ మునీ అను నేను ఈ దినం నుండి షేక్ మున్నీ భర్త షేక్ చాన్‌బాషాగా మార్చుకున్నాను.

ఇంటి పట్టాల మంజూరులో అవకతవకలు

- అధికారుల చేతివాటం
- అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మంజూరైన ఇంటి పట్టాల్లో అవకతవకలు జరిగినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే బి.కొత్తకోట అర్బన్ ప్రాంతాల్లో మంజూరైన ఇంటి పట్టాలను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఈనెల 20న పంపిణీ చేశారు. ఆ సమయంలో అందుబాటులో లేని లబ్ధిదారులు వారి వారి సచివాలయ పరిధిలో తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక్కడే సంబంధిత విఆర్‌ఒలు చేతి వాటం ప్రదర్శించారని ఆరోపణలు వస్తున్నాయి. అర్బన్ పరిధిలో మంజూరైన లబ్ధిదారులకు 1022, 59 సర్వే నెంబర్లలోని లేఅవుట్‌ని కేటాయించారని అన్నారు.సర్వే నెంబర్ 59లో మంజూరైన లబ్ధిదారుల పట్టాలను మార్పు చేసి ఆ పట్టాలను తమకు కావాల్సిన కేయించుకొని, నిజమైన లబ్ధిదారులకు సర్వేనంబర్ 1022లో



సర్వే నంబర్ మార్పు చేసిన ఇంటి పట్టా

స్థలం మంజూరు అయినట్లు పట్టాలో మార్పు చేశారని తెలిపారు. సీరియల్ నెంబర్ ప్రకారం రాసిన వాటిని గోల్‌మాల్ చేసి తమకు కేటాయించిన స్థలాన్ని మార్పు చేశారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు విచారించి తమకు కేటాయించిన స్థలంలోనే ఇళ్లు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరారు. ఈ విషయంపై కమిషనర్‌ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, అవినీతికి పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ అన్సారీ దృష్టికి తీసుకపోగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమాలకు పాల్పడిన గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

సైన్స్‌తోనే సమాజాభివృద్ధి: ఎంఇఒ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ సాంకేతికపై మక్కువ పెంచుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఇఒ రఘునాథరాజు పేర్కొన్నారు. బుధవారం మన్నూర్ జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎపి శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్సు వరమా లేదా శాపమా అనే అంశం పై జరిగిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంఇఒ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో రాజంపేటలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థి వి.శ్రీహిత, మన్నూరు ఉన్నతపాఠశాల విద్యార్థి ఇ.గీతిక, తాళ్లపాక ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ.హాసిని, పుల్లంపేట కెజివిబి పాఠశాల విద్యార్థి ఇ.సాయిగౌతమిలు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి పరిశోధనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించడం చాలా అవసరమని అన్నారు.కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళను, సైన్సు ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆప్‌కాస్ట్ అకడమిక్ కో-ఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలికిరి:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్‌పిహైస్కూల్ హెచ్‌ఎం జయమ్మ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ కరీముల్లా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఆర్‌సి పరిధిలోని పది ప్రాథమిక పాఠశాలు, రెండు హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వర్కింగ్ మోడల్స్, డెమో మోడల్‌ను తయారు చేసుకుని ప్రదర్శించారు. సీనియర్ విభాగంలో (8-9) వి హారతి బాలికలహైస్కూల్ (ఎర్త్ సాటిలైట్)మొదటి బహుమతి, డి.సంతోష్ గవర్నమెంట్ హై స్కూల్ (రాకెట్ ప్రయోగం) రెండవ బహుమతి, ఎస్ సాహిత భాను(యాసిడ్ రైన్) తృతీయ బహుమతి సాధించారు. కార్యక్రమానికి సిఆర్‌సి పరిధిలోని పాఠశాల ఉపాధ్యాయులు మురాషా వలి, వెంకటరమణారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె :** స్థానిక ప్రశాంత్ నగర్‌లోని జ్ఞానోదయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించినట్లు కరస్పాం డెంట్ ప్రసాదరావు తెలిపారు. బాలబాలికలు వివిధ అంశాలలో ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ సైన్స్ సంబరాలు చేసుకొని పరిజ్ఞానాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ భవాని ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.**నందలూరు:** జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు స్థానిక నందలూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో హెచ్‌ఎం శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయులు శివవరప్రసాద్, సరోజినిదేవి, రాగసుధ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత దేశ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒలు నాగయ్య, అనంత కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్రుత్వ, డ్రాయింగ్,క్విజ్ పోటీలు, సైన్స్ ప్రోజెక్టులు,ప్రయోగాలు అంశాలపై సైన్స్ ఫేర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలు గా ఎస్. రౌఫ్‌బాషా, సుభాష్ బాబు, లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుణ్యవతి, కృష్ణయ్య, హరికృష్ణ, రామకృష్ణ, కొండ మూర్తి, రజిని, విమలమ్మ, సురేష్ బాబు, శివయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** స్థానిక గాంధీ నగర్‌లోని విజ్‌డమ్ సిబిఎస్ఇ స్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతీయ శాస్త్రవేత్త సివి.రామన్ జ్ఞాపకార్థం జరుపుకునే సైన్స్‌డే వేడుకలలో భాగంగా విద్యార్థులు రూపొందించిన రకరకాల సైన్స్ పరికరాలను ప్రదర్శించడమే గాక అవి ఎలా పనిచేస్తాయి వాటి ఉపయోగాలు ఏమిటి అనే విషయాలు చక్కగా వివరించి చెప్పడం అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ మదన్మోహన్, ప్రిన్సిపల్ కోటి, నాగేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి.కమ్మపల్లి లో ఎంఇఒ చక్రధర్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాగి, మెంతుల మొల కలతో శరీర అవయవాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఏ అంశం పట్ల అయినా స్వతహాగా ఆలోచించడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఆషిఫ్, రమ ణారెడ్డి, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, బాలనరసింహులు, షామీర్‌బాషా, గిరిధర్, శేషాద్రి, హేమలత, ప్రమీల, ప్రమీలకుమారి విద్యార్థులు పాల్గొ న్నారు. **రాయచోటి :** పట్టణంలోని కొత్తపేటలోని మురళి యుపి స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సరితాదేవి, హెడ్మాస్టర్ లక్ష్మీప్రియల ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులు భార్గవి, రుహీన, జుబేరియా, లలిత, రజిని, మల్లే శ్వరిల పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ రకాల సైన్సు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. **కలకడ :** విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎంఇఒ మునీంద్ర నాయక్ పేర్కొన్నారు. మండలంలోని కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో ఎంఇఒ-2 రామ చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శివారెడ్డి , మహే శ్వరి, షౌకత్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.**రాయచోటి :** విజ్ఞాన శాస్త్ర ప్రగతి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.సైన్స్ రంగవల్లుల పోటీలు, సైన్స్ నాటికలు, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రవిశంకర్, రామయ్య, ఉమాదేవి, రెడ్డి శేఖర్, నబీ సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.**వాల్మీకిపురం:** తన పరిశోధనలతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన శాస్త్రవేత్త సర్ సివి రామన్ సేవలు నేటి తరానికి ఆదర్శమని మండల విద్యాశాఖ అధికారి వెంకటరత్నం అన్నారు. బుధవారం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు. భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహిత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణ, హెచ్‌ఎంలు శ్రీదేవి, సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.



రాజంపేట : విద్యార్థికి మోమెంటో, ప్రశంసా పత్రం అందిస్తున్న ఎంఇఒ

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం : ఎంపిపి



కలకడ: పల్స్ పోలియోపై గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

పోలియో రహిత సమాజం నిర్మించడమే కేంద్ర ప్రభుత్వం ఆశయంగా పెట్టుకున్నట్లు ఎర్రకోటపల్లి వైద్య అధికారి పి.జవహర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో బూత్ కో-ఆర్డినేటర్ల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపల పిల్లలు లందరికీ పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం రాకుండా బిడ్డలను రక్షించాలని అన్నారు. గ్రామస్థాయిలో మొదటి రోజు బూత్‌డే, రెండు రోజులు రోజు గృహ సందర్శనముల ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకు మొదలు పెట్టి సాయంత్రం 6 గంటలవరకు చేయాలని వైద్యాధికారి ఆదేశించారు. కార్యక్రమంలోఎంపిహెచ్ఇఒ జి. జయరామయ్య, పిహెచ్ ఎన్.కె.సుబ్బరత్నమ్మ, హెల్త్ సూపర్వైజర్ యం.వెంకటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు పి.శ్రీలక్ష్మి ఎన్.వాణి, జె.భాగ్యమ్మ. ఎస్‌వి.రవణమ్మ. బి.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.**ఎంపిడిఒ కార్యాలయంలో..** మండల కేంద్రమైన కలకడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మార్చి3 న జరిగే పల్స్ పోలియో సంబంధించి గోడపత్రాలను ఎంపిపి శ్రీదేవిరవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున, జవహర్‌బాబు, హెల్త్ సూపర్వైజర్, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.**రామపురం :** మండలంలో మార్చి 3న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి వినోద్‌కుమార్, ఎంఇఒ రామకృష్ణుడులు కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పల్స్ పోలియో నిర్వహణ పై టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 13 పంచాయతీలలో 0-5 పిల్లలు 4072 మంది ఉన్నారని వీరందరికీ మూడు చుక్కల పోలియో చుక్కలు వేయడం కోసం ఐదు రూట్‌లో 47 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణం చేసే పిల్లల కోసం మండల కేంద్రంలోని బస్సు స్టాప్ వద్ద ఒక పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఇఒపిఆర్‌డి ఉషారాణి, సిహెచ్‌ఒ ఎలేజర్, ఐసి డిఎస్ సూపర్వైజర్లు పద్మజ రాణి, సుజాత పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండ లంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రయిఒ ఆశ కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, సిహెచ్‌ఒలకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి పోలియో కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. 0-5 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని కోరారు. **నిమ్మనపల్లి:** మండలంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, సి హెచ్ ఓ లకు పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి పోలియో కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. 0-5 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని కోరారు. పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేసేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

సిఎం జగన్ మహిళల పక్షపాతి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ములకలచెరువు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మహిళా, రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ములకలచెరువు మార్కెట్ యార్డ్ ఆవరణంలో తంబళ్లపల్లి, ములకలచెరువు రెండు మండ లాలకు సంబంధించిన ఆసరా చెక్కులను మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ఏదైతే హామీ ఇచ్చారో ఆ పథకాలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి భారతదేశంలో ఎక్కడ లేరని తెలిపారు. దేశంలో ఎక్కడ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలోనూ కనిపిం చవని చెప్పారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఆకౌంటకు నగదు జమ కావడం జరిగిందని అన్నారు. ఇలా ఒకేరోజు మహిళలు, రైతులకు సమన్యాయం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సిఎం ధ్యేయమన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలతో మహిళలు ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు ప్రజలంతా వైసిపికి అండగా నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మరల వైసిపిని బలపరచి జగన్‌ను మరల సిఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి సాయిలీలా, ఉమామహేష్, జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి, జిల్లా నాయకులు రవీం ద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మన్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి



పోలింగ్ కేంద్రాల పరిశీలనలో ఆర్‌డిఒ రంగస్వామి

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని పోలింగ్ కేంద్రాలను రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అప్ప కొండయ్యగారిపల్లి, లక్కిరెడ్డిపల్లి, రెడ్డివారిపల్లి, ఈడిగపల్లి , చౌటుపల్లి పోలింగ్ కేంద్రాలలో సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మరుగుదొడ్లు, వసతులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డిపి రెడ్డన్న, ఎంఇఒ చక్రనాయక్, పంచాయతీ కార్యదర్శులు , విఆర్‌ఒలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ వితరణ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని మెయిన్ స్కూల్‌కు బట్టర్ ఫ్లై ఫౌండేషన్ సేవా స్వచ్ఛంద సంస్థ వారు రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి వసతి కోసం విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు 500 లీటర్లు సామర్థ్యం గల ఒక పెద్ద నీటి ట్యాంక్‌ను వితరణ చేశారని ప్రధానోపాధ్యాయులు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బట్టర్ ఫ్లై సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ పేద పిల్లలుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవా సహకారం అందించు టకు తమ సంస్థ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. సంస్థ సభ్యులు మధు జన్మదిన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులందరికి కేకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, మస్తాన్ బాషా, బట్టర్ ఫ్లై ఫౌండేషన్ సభ్యులు మధు, కిరణ్, జమీర్, గౌస్, దినేష్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-కలికిరి

వేసవికి అనుగుణంగా ఉపాధి కూలీలకు, కావలసినటువంటి సౌకర్యాలను సమకూర్చుకోవాలని ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. స్థానిక మండల కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమావేశమై ఉపాధి హామీ సిబ్బందికి వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి కూలీలకు సమయపాలన మార్చి వేసవిలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు, త్రాగునీటి సమస్య అవసరమైన చోట సేమియానాలు, ఉపాధి కూలీలకు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలో కూలీలకు అవసరమైన చోట వారు కోరిన చోట మాత్రమే పనులు కల్పించాలని కూలీల పట్ల ఉపాధి హామీ సిబ్బంది కఠినంగా వ్యవహరించరాదని సిబ్బందికి సూచించారు. అనంతరం మునే వాండ్లపల్లి గ్రామపంచాయతీ సచివాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను, సమయపాలన పాటించి యూనిఫామ్ కచ్చితంగా ధరించాలని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టు కొని సచి వాలయ కార్యాలయంలో కచ్చితంగా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఇంజినీరింగ్‌శాఖ సిబ్బందిని ఆదేశించారు. గ్రామ పరిధిలో వచ్చినటువంటి సమస్యలను సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని పేర్కొన్నారు.

టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని నక్కలపల్లి, జెట్టివారిపల్లి, సి.కందులవారిపల్లి గ్రామాల్లో బుధవారం టిడిపి మహిళా నాయకురాలు నగిరిపాటి రేవతి విస్తృతంగా పర్యటించారు. టిడిపి, జనసేన కూటమి కలిసి ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పింఆచరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రాజధాని లేని రాష్ట్రం లాగా మన ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏర్పడిందని, దీనిని సరైన పద్ధతిలో అభివృద్ధిపరిచి పక్క రాష్ట్రాలకు పోటీ పడాలంటే టిడిపి, జనసేనకే చెందుతుందని అన్నారు. జెట్టివారిపల్లె, నక్కలపల్లి, సి.కందులవారిపల్లి గ్రామాల్లో మాజీ సర్పంచ్‌లు, సీనియర్ టిడిపి నాయకులను, ప్రస్తుత సర్పంచ్‌లను కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గంలో టిడిపిని గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల పరిధిలోని కాకుళారం గ్రామ పరిధిలోని చిలకపాటి వాండ్లపల్లి దళితుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల ఓట్లు, సీట్లు కావాలని, దళితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చిలకపాటి వాండ్లపల్లిలో ఉన్న బోరులో నీళ్లు రావాలంటే మహిళలు పనులు మానుకొని గంటల తరబడి గుక్కెడ నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు. ఇప్పటికైనా స్పందించిదళితవాడలకు తాగునీరు, సిసిరోడ్లు, వీధి దీపాలు, డ్రెయినేజీ వ్యవస్థ, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కస్తూరిబా పాఠశాలలో బుధవారం ఎంఇఒ చక్రధర్‌రాజు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మోడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా పరీక్ష హాజరయ్యే విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు.కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, పత్యేక అధికారి రూత్ మేరీ, ఎం ఐఎస్ శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-ములకలచెరువు

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ములకల చెరువు మండలంలో బుధవారం వెలుగు చూసిన ఘటనకు సంబంధించి మొలకలచెరువు పోలీసుల కథనం మేరకు.. మండలంలోని చౌడ సముద్రం పంచాయతీ, చుంచు వారిపల్లికి చెందిన రైతు భాస్కర్(48) పంటల సాగు కోసం స్థానిక వడ్డీ వ్యాపారుల వద్ద కొంత అప్పులు చేశారని తెలిపారు. ఆ అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయారని, అప్పులు చెల్లించమంటూ రుణదాతల ఒత్తిళ్లతో తీవ్ర మనస్తాపం చెందాడని చెప్పారు. అప్పులు తీర్చే మార్గం లేక జీవితంపై విరక్తి చెంది పంట పొలాలకు ఉపయోగించే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని చెప్పారు. కుటుంబీకుల గమనించి చికిత్స కోసం వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారని అన్నారు. అక్కడి వైద్యులు పరీక్షించి ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని రెఫర్ చేశారని, వెంటనే బాధిత రైతును తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో 104 వైద్య సేవలు

ప్రజాశక్తి-పుల్లంపేట



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మండల పరిధిలోని రంగంపల్లె గ్రామంలో బుధవారం పేద ప్రజ లకు అందు బాటులో 104 వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని డాక్టర్ సానేశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మెరుగైన వైద్యం నోచుకోని వారికి కూడా 104 వాహనం ద్వారా గ్రామాల్లోని ప్రజల ఇంటి వద్దకే వెళ్లి అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సచివాలయానికి నెలకు రెండుసార్లు 104 వాహనం అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 67 రోగాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ నాగజ్యోతి, ఎఎన్‌ఎం రాములమ్మ, ఆశ వర్కర్ పాల్గొన్నారు.